RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 348 పేజీలు - 04 వెల - 05/- శుక్రవారం 30 ఆగష్టు 2024

# ఓటుకు నోటు కేసును తోసిపుచ్చిన సుప్రీంకోర్టు.!

-కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేసిన జగదీశ్ రెడ్డి.

-అపోహలతో విచారణను బదిలీ చేయలేమన్న సుప్రీంకోర్టు.

-అనుమానాల నివృత్తికి స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడి.




ఓటుకు నోటు కేసుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ కేసు ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే విచారణకు స్పెషల్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు తెలిపింది. ఓటుకు నోటు కేసును విచారించే ఏసీబీ (హెూంశాఖ) ముఖ్యమంత్రి పరిధిలో ఉందని పిటిషనర్ (జగదీశ్ రెడ్డి) కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. కేసు ట్రయల్‌పై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వ కౌంటర్ అఫిడవిట్‌లో వైఖరి మారిందని జగదీశ్ రెడ్డి న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో ఎలాంటి విచారణ జరగడం లేదని పేర్కొన్నారు. కేసులో నిందితులుగా సీఎం, హెూంమంత్రి ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలోనూ సీఎం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, పోలీసుల సంగతి తేలుస్తామని వ్యాఖ్యలు చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

అపోహలతో విచారణను బదిలీ చేస్తే న్యాయవ్యవస్థపై నమ్మకం లేనట్లే అవుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తామని... తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని ధర్మాసనం పేర్కొంది. స్వతంత్ర ప్రాసిక్యూటర్‌ను నియమిస్తామని, అందరి అనుమానాలను నివృత్తి చేసేందుకు ఈ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తున్నట్లు వెల్లడించింది.

# కార్మికుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ విధానం.!



- కార్మికుల హక్కులు పరిరక్షించాలి.
- అర్థంలేని నిబంధనలతో పరిశ్రమలపై వేధింపులు ఉండకూడదు.
- సేఫ్టీ విషయంలో రాజీపడకండి...
- ఫ్యాక్టరీస్ భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్.
- ఈఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం...
- రాష్ట్ర వాటా నిధుల విడుదల చేస్తాం.
- రూ.10 లక్షల బీమాకు త్వరలో శ్రీకారం.
- కార్మిక శాఖపై సమీక్షలో సీఎంచంద్రబాబు నాయుడు.

2లో



# వైసీపీ ఎంపీల రాజీనామాకు ఆమోదం

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 29: రాజ్యసభ సభ్యత్వానికి వైసీపీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు తమ లేఖలను సమర్పించారు. కాగా, వీరి రాజీనామా లేఖలను రాజ్యసభ ఛైర్మన్ ఆమోదించినట్లు ప్రకటన వెలువడింది. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రకటన విడుదల చేశారు. వీరిద్దరి రాజీనామాతో ఏపీలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయ్యాయి.

# ప్రజాకోర్టులో తీర్పువచ్చింది..

## ఇక విశాఖ కోర్టులోనే తీర్పు రావాలి.!

-విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతోనే వచ్చాను.

-వైసీపీ రాసలీలల్లో అధికారులు కూడా భాగస్వాములు అయ్యారు.

-సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో విశాఖ కోర్టుకు హాజరైన మంత్రి లోకేష్.

-తదుపరి విచారణ అక్టోబర్ 18కి వాయిదా.



ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం ఆగస్టు 29: ప్రజాకోర్టులో ఎన్డీయే కూటమికి బ్రహ్మాండమైన తీర్పు వచ్చిందని.. ఇక విశాఖ జిల్లా కోర్టులోనే తీర్పు రావాల్సి ఉందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సాక్షిపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం గురువారం విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో మంత్రి హాజరయ్యారు తదుపరి విచారణను కోర్టు అక్టోబర్ 18కి వాయిదా వేసింది. “చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి” పేరుతో సాక్షి పత్రిక 2019 అక్టోబర్ 22న అసత్య కథనం ప్రచురించింది. దీంతో అవాస్తవాలతో తన ప్రతిష్టను ఉద్దేశపూర్వకంగా దిగజార్చారంటూ నారా లోకేష్ సాక్షి పత్రికపై రూ.75 లక్షలకు పరువునష్టం దావా వేశారు.మిగతాది 2లో...

# టీడీపీ గేట్లు తెరిస్తే వైసీపీ మొత్తం ఖాళీ.!

## - టీడీపీ విలువలు కలిగిన పార్టీ ఎమ్మెల్యే గంటా.



ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం ఆగస్టు 29: వైఎస్సార్?సీపీ మునిగిపోయే నావ అని ఈ విషయం ముందే చెప్పానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వైసీపీలో జగన్ తప్ప ఎవరూ మిగలరేమోనని సందేహం వ్యక్తం చేశారు. తాము గేట్లు తెరిస్తే వైసీపీ మొత్తం ఖాళీ అవుతుందని గంటా జోస్యం చెప్పారు. టీడీపీ విలువగల పార్టీ అని రాజీనామా చేసి వచ్చిన వారినే పార్టీలోకి స్వాగతిస్తామని స్పష్టం చేశారు. విశాఖ అభివృద్ధికి ‘విజన్ డాక్యుమెంట్’ సిద్ధమవుతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వివరించారు. వైజాగ్?ను ఆర్థిక, పారిశ్రామిక, పర్యాటక సహా అన్నిరంగాల్లోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. వనరులను సక్రమంగా వినియోగించుకోవడంతోపాటు మౌలిక వసతులను పెంచడమే దీని ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. దార్శనిక పత్రాన్ని ఎలా రూపొందిస్తున్నారు అందులో ఏఏ అంశాలు పొందుపరిచారో ఎమ్మెల్యే గంటా వివరించారు. రాష్ట్రానికి ఆర్థిక రాజధాని అయిన విశాఖని వైఎస్సార్?సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు సర్వ నాశనం చేసిందని మండిపడ్డారు.

# ముంబై హీరోయిన్ కేసు.. షాక్ లో వైసీపీ



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 29: ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన స్నేహితుని కోసం ఏకంగా ఒక కేసులో ఇరుక్కోబోతున్నారా? అవుననే అంటున్నారు కొందరు పోలీస్ అధికారులు. ముంబై సినీనటి కాదంబరీ జత్వానిపై వేధింపులకు ఏపీ ప్రభుత్వం గతంలో పాల్పడిందనే ఆరోపణలపై ఆమె నుంచి ఆన్లైన్లో ఫిర్యాదు తీసుకుని క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు జత్వాని ఫిర్యాదును విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు గురువారం మధ్యాహ్నం స్వీకరించారు. ఈ మేరకు దర్యాప్తు జరగనుంది. ఇందులో ఇద్దరు ఐపీఎస్ అధికారులు ప్రధాన పాత్ర పోషించినట్లు ఇప్పటికే జత్వాని ఆరోపించారు. వారిపై కూడా కేసు నమోదు చేయనున్నట్లు సమాచారం. తన స్నేహితుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్‌ను రక్షించడం కోసం సరిదిద్దుకోలేని తప్పు చేశారనేది ఆరోపణ. ముంబయి హీరోయిన్ కాదంబరి జత్వాని ప్రముఖ పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్‌కు ప్రేమాయణమో, అక్రమ సంబంధమో, మరే రాచకార్యమో గానీ గట్టి సంబంధం ఉంది. కొంతకాలం బాగానే నడిచినా అది బెడిసి కొట్టి ఇద్దరు విడిపోయారు. వారి మధ్య ఉన్న గొడవలు ముదిరిపోయి జత్వాని ముంబయిలో సజ్జన్‌పై రేప్ కేసు పెట్టింది. ఆ కేసు నుంచి బయటపడేందుకు సజ్జన్ తన మిత్రుడైన ఏపీ సీఎం జగన్‌ను అప్పట్లో ఆశ్రయించారు. ఎక్కడో ముంబయిలో జరిగినదానికి తానేం చేయగలనని ఆయన సున్నితంగా తిరస్కరించవచ్చు. కానీ వారిద్దరి మధ్య ఉన్న స్నేహం, ఆర్థిక సంబంధాలు ఆ పని చేయనివ్వలేదు. మిత్రుణ్ణి ఎలాగైనా బయటపడేయాలని తన వందిమాగధులకు పురమాయించేశాడు. జత్వానీకి వైఎస్సార్‌సీపీతో దూరపు సంబంధం ఉన్న కుక్కల విద్యా సాగర్‌తోనూ లింకు ఉంది. సజ్జన్ జిందాల్, జత్వానీ, కుక్కల విద్యా సాగర్.. ఈ ముగ్గురి మధ్య జరిగిన వ్యవహారమే ఇప్పుడు బయటకు వచ్చిన ఇన్ని ట్విస్ట్ లకు కారణమైంది. ఇబ్రహీంపట్నంలో విద్యాసాగర్‌కు ఉన్న భూమిని జత్వానీ కొనుగోలు చేసిందట. ఎక్కడో ముంబయిలో ఉండే సినీ నటి తనకు ఏమాత్రం పరిచయం లేని, అసలు తనకు తెలియని విజయవాడలో భూమి కొనడం ఏమిటి? అంటే విద్యా సాగర్‌తోనూ ఏదో బలమైన బంధమే ఉండి ఉండాలి. దానికి సంబంధించిన లావాదేవీపైనే కుక్కల విద్యా సాగర్ ఆమెపై కేసు పెట్టాడు. సజ్జన్ కోసం తెలివిగా విద్యా సాగర్‌తో ఈ కేసు పెట్టించారనేది ప్రస్తుతం జగన్ పై ఆరోపణ. విద్యా సాగర్‌కి, జత్వానీకి మధ్య కూడా గాఢమైన బంధమే ఉందని చెబుతున్నారు. దీంతో అతనితో కేసు పెట్టించి దాన్ని ఉపయోగించుకుని ఆమె కుటుంబం మొత్తాన్ని వేధించి ముంబయిలో సజ్జన్ జిందాల్‌పై పెట్టిన కేసును ఉపసంహరించుకునేలా చేశారనటంలో సందేహం లేదని చెప్పొచ్చు. ఇందులో అప్పటి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీది కీలకపాత్ర ఉందని ప్రస్తుత ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. సీఎం ఆదేశం కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో వారికి ఆ సెటిల్మెంట్ చేయకతప్పలేదు. మధ్యలో సెటిల్మెంట్ ఎంతవరకు వచ్చిందో ఫాలోఅప్ చేసి సజ్జల రామకృష్ణారెడ్డి చేశారనేది వాస్తవమని పలువురు అంటున్నారు. పూర్తిగా అప్పటి సీఎం జగన్ కనుసన్నల్లో ఈ వ్యవహారం అంతా నడిచిందని ప్రచారం సాగుతోంది. టీడీపీ అధికారంలోకి రావడంతో గోప్యంగా జరిగిన ఈ మొత్తం భాగవతం బయటకొచ్చింది. ఈ కేసులో కాదంబరి జత్వానికీ అన్యాయం జరిగిందనడంలో సందేహం లేదు. అలా అని ఆమె పూర్తిగా అమాయకురాలనీ చెప్పలేం. ఆమె పలువురికి హనీ ట్రాప్ వేసిందని, అందులో సజ్జన్, విద్యాసాగర్ ఉన్నారని చెబుతున్నారు. ఆ ఉచ్చులోంచి బయటపడే క్రమంలోనే ఇదంతా జరిగినట్లు మరో వాదన వినిపిస్తోంది. ముంబయి వ్యవహారాలు అలాగే ఉంటాయి. అందులో జగన్ దూరడం ఏమిటి? దానికోసం తన ఫుల్ పవర్‌ను ఉపయోగించడం ఏమిటి? సజ్జన్‌కు నో చెప్పలేని పరిస్థితుల్లో ఇదంతా చేయాల్సివచ్చిందని జగన్ సన్నిహితులు అంటున్నారు. సజ్జన్ జిందాల్‌ను రక్షించే క్రమంలో జగన్ అభాసుపాలు కావాల్సి వచ్చిందనేది ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న చర్చ. గతంలో పనిచేసిన ఇద్దరు పోలీసు అధికారులు, ఫిర్యాదుదారు, గతంలో జత్వానీపై ఫిర్యాదు చేసిన వారికి మాత్రమే వాస్తవాలు తెలుసు. ఈ వాస్తవాలను వెలికి తీయడంలో విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ఎంతవరకు సక్సెస్ అవుతారో వేచి చూడాల్సిందే.

# వైసీపీ పార్టీ లోకి మారలేదని టీడీపీ కార్యకర్తల భూములు కబ్జా.!

-వ్యవసాయ పొలంలో మామిడి మొక్కలు పీకేసి ఆటో నగర్ పేరుతో రాత్రికి రాత్రే బోర్డులు.

-బుగ్గనతో మాట్లాడాలంటూ తాహాశీల్దార్ బ్రోకర్ పనులు.

-వైసీపీ నేతల అండతో గుడిని కూల్చి భూమి కబ్జా.

-భూమిని కబ్జాచేసి మహిళపై దాడి.. బాధితులు గ్రీవెన్స్ లో ఫిర్యాదు.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 29 : అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం మూరేవాండ్లపల్లే వైసీపీ నేత అండతో తాటిగుంటిపల్లె పంచాయతీ బర్నేపల్లిలో పూర్వకాలం నుండి ఉన్న ఆక్కదేవతల ఆలయాన్ని గుండ్లూరు వెంకట రమణ, ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యం ఆక్రమించుకొని గుడిని జేసీబీతో కూలగొట్టారని.. గుడి కోనేరును దున్నేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు నేడు మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతులు స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, డూండి రాకేష్, స్వామిదాసు లకు అర్జీలు అందించి వేడుకున్నారు. గుడిని కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన నేతలు సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి గ్రీవెన్స్ వచ్చిన ప్రజా సమస్యలను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

1995 నుండి టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తోన్న నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతం చర్లకు చెందిన మేకల నాగరాజును వైసీపీలోకి మారమంటే మారలేదని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆయన అనుచరులు కక్షగట్టి.. నాగరాజు తన వెంట తిరుగుతున్న మరికొందరి పొలాలు 4 ఎకరాల 26 సెంట్లు గుంజుకొని.. రాత్రికి రాత్రే తోటలో ఉన్న మాడి మొక్కలను పికేసి ఆటోనగర్ పేరుతో బోర్డు పెట్టారని.. ఇదేంటని ఎమ్మార్వోను అడిగితే బుగ్గన వద్దకు వెళ్లి కలవాలని చెప్పాడని.. వైసీపీ కండువా వేసుకోవాలని బెదిరించారని.. భూమిని లాక్కుని నేటికి పరిహారం ఇవ్వలేదని.. ప్రశ్నించినందుకు పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి జైలుకు పంపిస్తామని భయపెట్టారని నాగరాజు నేడు గ్రీవెన్స్ లో మంత్రి ఫరూఖ్ మందు వాపోయాడు. వెంటనే మంత్రి అక్కడి అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశిచారు.

తమ స్థలంలో అక్రమంగా ఫెన్సింగ్ రాళ్లు వేస్తుడటంపై ప్రశ్నించినందుకు ఒక మహిళనని కూడా చూడకుండా తనను దారుణంగా కొట్టారని.. డొక్కలో పొడుస్తూ.. పైటలాగేసి పిడిగుద్దులు గుద్దారని.. కర్రలతో కొట్టారని అడ్డుకోబోయిన తన భర్తను చంపడానికి చూశారని.. వారినుండి తప్పించుకుని 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశామని ఎన్టీఆర్ జిల్లా ఏ. కొండూరు మండలం చీమలపాడు పెద్ద తండా గ్రామానికి చెందిన జరబల కొండా భార్య జానకి నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తమను కొట్టి చంపడానకి వచ్చి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని.. తమ స్థలంలో ఫెన్సింగ్ రాళ్లు వేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన భూమికి పట్టా పాసుపుస్తకం ఇవ్వాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని పిత్రార్జితంగా వచ్చిన భూమిని సర్వే చేసి పట్టా ఇవ్వమని అడిగితే.. మండల సర్వేయర్ శ్రీనివాసుల నాయక్ లంచం డిమాండ్ చేశాడని.. అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం తాటిగుంటిపల్లికి చెందిన కృష్ణయ్య నేడు గ్రీవెన్స్ లో నేతల ముందు మొరపెట్టుకున్నాడు. సమస్య విన్న నేతలు అర్జీని స్వీకరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో తాము తీవ్రంగా నష్టపోయామని.. ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు %ఴ% ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వైసీపీపై మండిపడ్డారు. సమ్మె సందర్భంగా కొంతమందికి మాత్రమే వేతనాలు పెంచి మిగిలిన వారిని పట్టించుకోలేదన్నారు. జిల్లా మండల స్థాయి విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తోన్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, మిస్ కోర్డినేటర్స్, మండల లెవల్ అకౌంటెంట్ లు, క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్లకు వేతనాలు పెంచలేదన్నారు. దయచేసి పెరిగిన నిత్యావసరాల దృష్ట్యా జీతాలు పెంచాలని వేడుకున్నారు. ఈపీఎఫ్, సమాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలని వేడుకున్నారు. సమగ్ర శిక్షా ప్రాజెక్టులో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. డైలీ వేజ్ పద్ధతిలో పనిచేస్తోన్న ఏఎన్ఎం, అకౌంటెంట్, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచి రిటైర్ అవుతున్న ఉద్యోగులకు వన్ టైం రిటైర్మెంట్ అలవెన్స్ కింద రూ. పదిలక్షలు ఇవ్వాలని నేతలకు వినతి అందించారు.గత టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు అయితే దానికి రూ. 25,000 కట్టామని.. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం తమకు ఆ ఇంటిని నేటికి ఇవ్వలేదని.. దయచేసి తమకు కేటాయించిన ఇంటిని తనకు ఇప్పించాలని అంతే కాకుండా తాను నడవలేని దివ్యాంగుడినని.. తనకు ఎటువంటి జీవనాధారము లేదని తనకు వికలాంగ పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ బుడమేరుకు చెందిన మల్లు శ్రీరాములు నేడు గ్రీవెన్స్ లో వేడుకున్నాడు.

చిత్తూరు జిల్లా కొండయ్య పల్లి పంచాయతీ తట్టివారి పల్లి ప్రజలు గ్రీవెన్స్ లో నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. తమ పల్లె ప్రజలకు శ్మశాన వాటిక లేకపోవడంతో.. ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు ఇబ్బందిగా మారిందని.. దయ ఉంచి తమ పల్లె ప్రజలకు శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని ఆ పల్లె ప్రజలు కోరారు.పల్నాడు జిల్లా మాచవరం మండలం రేకుల గడ్డ గ్రామానికి చెందిన పూజ వెంకయ్య విజ్ఞప్తి చేస్తూ.. పులిచింతల ప్రాజెక్ట్ భూసేకరణలో భాగంగా తమ భూమి ఎకరా 90 సెంట్లు తీసుకొని నేటికి పరిహారం ఇవ్వలేదని%ొ%ా తాము నష్టపోయిన భూమికి పరిహారం ఇప్పించాలని వెంకయ్య నేడు గ్రీవెన్స్ లో వేడుకొన్నాడు.

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన చాకలి రజినికాంత్ విజ్ఞప్తి చేస్తూ.. తన ఇంటిని తగిలేలా కరెంట్ వైర్లు వెళు న్నాయని.. దాని వలన వర్షం పడినప్పుడు ఇంటికి కరెంట్ పాస్ అవుతుందని.. కరెంట్ షాక్ కొట్టి తన పిల్లలకు చేతులు కాలాయని.. తన ఇంటిపై నుండి వెళ్తున్న వైర్లను పక్కకు మార్చాలని అతను గ్రీవెన్స్ వేడుకున్నాడు. అలాగే వారి ఊరికి ఆళ్లగడ్డ నుండి నంద్యాలకు వయా గాజులపల్లి మీదుగా మధ్యాహ్న సమయంలో బస్సు లేకపోవడంతో విద్యార్థులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకున్నాడు. వి ం నీ గోకులం పథకంలో అర్హులకు న్యాయం చేయాలని... తాము చిన్నకారు రైతులమని గ్రామంలో పశువులు కాసుకుంటూ పాడిపై ఆధారపడి జీవిస్తున్నామని.. అర్హులమైన తమకు గోకులం పథకం వర్తింప చేయాలని పల్నాడు జిల్లా నూజెండ్ల మండలానికి చెందిన మాలేపాటి శివశంకరావు వేడుకున్నారు.

తన తండ్రికి వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ లో షేక్ ఖాదర్ తండ్రి చిన ఖాశీం పేరు మీద తప్పుగా మార్చారని తప్పును సరిచేయాలని ఎన్నిసార్లు అధికారులు చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని.. అక్రమ పేరు మార్పును తొలగించి తమకు న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తుళ్లూరుకు చెందిన షేక్ అబ్దుల్లా నేడు గ్రీవెన్స్ లో మొరపెట్టుకున్నాడు.

2018 లో శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, దివంగత అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాద్ చేతులమీదుగా తెనాలి నియోజకవర్గం జగ్గిరెడ్డిగుంటపాలెం శివారులో దాదాపు 300 ప్లాట్లు ఇచ్చారని.. ఆ కాలనీకి టీడీపీ హయాంలో వీధిలైట్లు వేశారని అప్పటికి ఆ కాలనీకి ఎటువంటి పేరు పెట్టలేదని.. తరువాత వైసీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ సానుభూతిపరులు కాలనీల్లో రోడ్లు వేయిస్తామని చెప్పి వైఎస్సార్ కాలనీ అని పేరు పెట్టి రోడ్లు కూడా వేయించలేదని... వైఎస్సార్ పేరును తొలగించి నాదెండ్ల మనోహర్ కాలనీ లేదా శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కాలనీగా నామకరణం చేయాలని కాలనీవాసులు నేడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు.

చేనేత పింఛన్ లు, వికలాంగ పింఛన్ లు, కాలేజీల్లో ఫీజుల సమస్యలు, ఉద్యోగాలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు ఇలా వందలాది అర్జీలు నేడు గ్రీవెన్స్ కు పోటెత్తాయి. నేతలు సమస్యలు విని అర్జీదారులకు న్యాయం జరిగేలా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

## దేశంలోనే మొట్టమొదటి మంకీపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్.. ఆవిష్కరించిన ఏపీ సీఎం చంద్రబాబు.

ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆగస్టు 29: మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణ కోసం పూర్తి స్వదేశీయంగా విశాఖ మెడ్ టెక్ జోన్ లో ఆర్టీపీసీఆర్ కిట్ రూపొందించారు. దీన్ని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురువారంనాడు ఆవిష్కరించారు.



మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణకు ఆర్టీపీసీఆర్ కిట్‌ను ఏపీలో అభివృద్ధి చేయడం అభినందనీయని చంద్రబాబు నాయుడు కొనియాడారు. సచివాలయంలో మొట్టమొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విశాఖ మెడ్ టెక్ జోన్ సీఈఓ జితేంద్ర శర్మ, జోన్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీపీసీఆర్ కిట్ ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.ఈ కిట్ ను తక్కువ ధరతో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మెడ్ టెక్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. మెడ్ టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్‌డెక్స్ మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్ పేరిట ఈ కిట్ రూపకల్పన చేసినట్లు సీఈఓ జితేంద్ర శర్మ సీఎంకు వివరించారు. ఈ కిట్ తయారీకి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ అర్గనైజేషన్ నుంచి అత్యవసర అంగీకారం లభించిందని తెలిపారు. మంకీపాక్స్ నిర్ధారణకు దేశీయంగా మొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను రూపొందించిన మెడ్ టెక్ జోన్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు.

## ప్రజాకోర్టులో తీర్పువచ్చింది..

(మొదటి పేజి తరువాయి)

కోర్టు విచారణ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గతంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే నాపై సాక్షి విశాఖ ఎడిషన్ లో అవాస్తవాలతో కూడిన కథనం ప్రచురించారు. విశాఖ ఎయిర్ పోర్ట్ లో తాను టీ, కాఫీల కోసం రూ.25 లక్షలు ఖర్చుచేశానని రాశారు. సాక్షి పత్రికలో పెట్టుబడులు మొత్తం వైఎస్ కుటుంబానివే. ఢిల్లీలో ఉన్న వీక్లీ మేగజైన్ కూడా అసత్యాలతో కూడిన కథనం ప్రచురించింది. దీనిపై ఆధారాలతో సహా ఇరువురికి లీగల్ నోటీసులు పంపించడం జరిగింది. బిల్లులు జనరేట్ అయిన 26 రోజుల్లో నేను ఒకే ఒక్క రోజు విశాఖలో ఉన్నానని స్పష్టంగా చెప్పడం జరిగింది. వీక్లీ మేగజైన్ తన తప్పుడు కథనంపై రీజాయిండర్ వేశారు. క్షమించమని కోరారు. సాక్షి పత్రిక మాత్రం ఒప్పుకోలేదు. దీంతో రూ.75 లక్షలకు సాక్షి పత్రికపై పరువునష్టం దావా వేశాను. టీడీపీకి అధికారం కొత్త కాదు. ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దని మా నాయకుడు చంద్రబాబునాయుడు గారు పదేపదే చెబుతారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా నా సొంత వాహనాలనే వినియోగించాను. వాటర్, టీ ఖర్చుకు కూడా నేను డబ్బులు చెల్లించాను. ఇప్పుడు మంత్రి అయిన తర్వాత, ఈ రోజు కూడా నా సొంత వాహనంలోనే వచ్చాను. డీజిల్ ఖర్చు కూడా నా జేబు నుంచే చెల్లిస్తున్నాను. విమానానికి కూడా నా సొంత డబ్బులే ఖర్చు పెట్టాను. ఒక కప్పు కాఫీ తాగను, ఒక బాటిల్ నీళ్లు కూడా ప్రభుత్వం నుంచి ఏనాడూ తీసుకోలేదు. నా తల్లిదండ్రులు నాకు నేర్పిన విలువలు అవి. బుధవారం రాత్రి కూడా విశాఖ పార్టీ కార్యాలయంలో నా సొంత బస్సులోనే నిద్రించాను. జగన్ రెడ్డి మాదిరిగా ఫైవ్ స్టార్ హొటళ్లు మేం వినియోగించం. సిగ్గులేకుండా ఇప్పుడు కూడా సాక్షి పత్రిక తరపున వచ్చిన న్యాయవాదులు వాదనలు వినిపించడం చాలా బాధాకరం.

## క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలి.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29: ఆగస్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజుని, ఆయన క్రీడలకు చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ నేషనల్ స్పోర్ట్స్ డేని జరుపుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైతే ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం ఏర్పడుతుందన్నారు. జిల్లాలోని యువత జాతీయ క్రీడల్లో యువత ఉత్సాహంగా పాల్గొని అనేక పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. శరీరం



దృడంగా వుండేందుకు ఏదైనా ఒక స్పోర్ట్స్ యాక్టివిటీలో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఫిట్ ఇండియా మొబైల్ యాప్ ను, ఫిట్నెస్ అసెస్మెంట్ పరీక్షను క్రమం తప్పకుండా అనుసరించాలన్నారు. అంతకుముందు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ



ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన జట్లకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న వారికి రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో పథకాలు సాధించిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ అసోసియేషన్ సెక్రటరీ పీడీలు, హెచ్ఎంలు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ విధానం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 29: సంపదకు మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కార్మిక శాఖ, పరిశ్రమలు, బాయిలర్స్, మెడికల్ సర్వీసెస్ శాఖలపై సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్మికుల సంక్షేమం విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్దిష్ట ప్రణాళితలో ముందుకెళ్లాలన్నారు. సేఫ్టీ విషయంలో పరిశ్రమలు రాజీ పడకుడదని, భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలన్నారు. తనిఖీలు అనేవి భద్రత పెంచేలా, తప్పులు సరిదిద్దేలా ఉండాలన్నారు. అంతే కానీ తనిఖీల పేరుతో పరిశ్రమల యాజమాన్యాలను వేధింపులకు గురిచేయవద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేసి తరవాత మళ్లీ సేఫ్టీ గురించి పట్టించుకోవడం లేదని....ఇలా కాకుండా నిర్దిష్టమైన ప్రణాళికతో భద్రత కోసం పనిచేయాలన్నారు. అధికారులు తరచూ తనిఖీలు చేయడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. తనిఖీలతో పాటు థర్డ్ పార్టీ ద్వారా కూడా ఆడిట్ జరపాల్సిన అవసరం ఉందన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటు జరిగితేనే ఉపాధిలభిస్తుందని...అనుమతుల జారీ విషయంలో పారదర్శకంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పరిశ్రమలు, సిబ్బంది, వాటి భద్రతపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 24,642 వేల ఫ్యాక్టరీలు రిజిస్టర్ అయ్యాయని వాటిలో 11.78 లక్షల మంది పనిచేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో రసాయన పరిశ్రమలు పెరిగిన దృష్ట్యా భద్రతా చర్యలు పర్యవేక్షించడానికి, ప్రమాదాలు అరికట్టడానికి ముగ్గురు కెమికల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉండాలన్నారు. రాష్ట్రంలో 3,700 బాయిలర్స్ ఉన్నాయని, ప్రతి ఏడాది వీటిని చెక్ చేస్తున్నామన్నారు. పరిశ్రమల్లో తనిఖీలకు అవసరమైన అధికారులను వెంటనే నియమిస్తామని ఈ మేరకు పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.మన రాష్ట్రంలో ఉన్న నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. 2014 నుంచి 2019 మధ్య ఈఎస్ఐ వైద్య సేవలు పొందే వారి సంఖ్య 5 లక్షల నుంచి 11 లక్షలకు పెరిగితే....ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఈఎస్ఐ సేవలు తగ్గాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. సీనియర్ డాక్టర్ మాత్రమే ఈఎస్ఐ ఆసుపత్రికి సూపరింటెండెంట్ గా ఉండాలని నిబంధనలు ఉన్నా...గత ప్రభుత్వం దాన్నీ తుంగలో తొక్కిందన్నారు. వైఎస్ఆర్ బీమాలో జరిగిన అక్రమాలను ఈ సందర్భంగా మంత్రి ...ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై సమాచారం సేకరించి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పేదలకు అందే సాయంలోను అక్రమాలకు పాల్పడితే ఎవరైనా ఉపేక్షించకూడదని....తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులతో మాట్లాడి ఈ విషయంలో ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

# జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా వున్నా వైద్యుల పోస్టులను భర్తీ చేయండి.

**-జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29:
నంద్యాల జిల్లాలో పేరుకే జిల్లా ఆసుపత్రి సమస్యలకు అది నిలయఆసుపత్రి అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు. నంద్యాల జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా వున్నా గుండెకు సంబందించిన డాక్టర్ మరియు ఊపిరితిత్తులకు సంబందించిన డాక్టర్ లేకపోవడంతో వాటికి సంబందించిన రోగులు ప్రైవేటు ఆసుపత్రికి పోయి ఆస్తులు గుల్ల చేసుకుంటున్నారని వారు ఆరోపించారు సమస్యలకు నిలయంగా మారిన ఆసుపత్రి బాగోగులు ఎవరికి పట్టవా అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ అధికారులను నాయకులను సూటిగా ప్రశ్నించారు ఆసుపత్రి ఆవరణలో పందులు కుక్కలు మరియు చెత్త చేదారం పెరుకపోయినా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని వారు ఆరోపించారు ఆసుపత్రి ఆవరణలో బైకులు వాహనాలు సరైన పద్ధతి లో పెట్టకపోవడం గేట్ ఎదురుగా ఆటోలు ఇష్టం వచ్చినట్టు పెట్టడం వలన అంబులెన్సు లకు ఇబ్బందులు పడుతున్నాయని పలుమార్లు విన్నవించుకున్న చెవిటివాడి ముందు శంఖం వూదిన చందంగా తయారైందని వారు ఆరోపించారు పేసెంట్ల పట్ల నిర్లక్ష్య వైఖరి మారాలని వారిపట్ల సంయుకంగా వుండాలని వారు సూసించారు డాక్టర్స్ పనివేళ్లలో పేసెంట్ ను చూసే సమయం లో సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా చూస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి లో నెల కొక సారి జరిపే సమావేశాలకు ప్రజా సంఘాలకు కూడా అవకాశం ఇస్తే అక్కడ వున్నా సమస్యలను తెలియజేసి వాటిని సరిచేసుకోవడానికి వీలుపడుతుందని వారు కోరారు సమస్యలకు నిలయంగా మారిన జిల్లా ఆసుపత్రి లో సమస్యలు పరిష్కరించాలని లేని తరుణం లో ఆసుపత్రి ఆవరణంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పెళ్లిరోజు పేదలకు పండ్లు పంపిణీ

**-వీరాభిమాని జి.జయన్న..డి చిన్న లింగమయ్య రోగులకు పండ్లును పంపిణీ.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29: ద
పులి కడుపున పులి పుడుతుంది అన్నట్లు డేర్ అండ్ డైనమిక్ పొలిటిషన్ క్రీ.శే. భూమా నాగిరెడ్డి,శోభ నాగిరెడ్డి పుణ్య దంపతులకు జన్మించిన యంగ్ డైనమిక్ లేడీ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ,భార్గవ రామ్ నాయుడు పెళ్లి రోజు సందర్భంగా ఆళ్లగడ్డ మరియు నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో పండ్లను పంపిణీ చేసిన వీరాభిమానులు జి.జయన్న, డి.చిన్న లింగమయ్య స్వచ్ఛందంగా ఆసుపత్రిలో రోగులకు రోగుల సహాయకులకు పండ్లను పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు కళ్యాణమస్తు కలకాలం చల్లగా జీవించాలని ఆ దంపతులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని అంచలంచలుగా ఎదగాలని ప్రార్థిస్తూ ఉడతా భక్తిగా ఒకేసారి ఆళ్లగడ్డ నంద్యాల ప్రభుత్వాసుపత్రుల్లో యంగ్ డేర్ అండ్ డైనమిక్ పొలిటిషన్ భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి నాయకత్వంలో నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రి మరియు ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి నందు బాలింతలకు, పేషెంట్లకు వారి సహాయకులకు ఆపిల్, బత్తాయి, పండ్లను పంపిణీ పంపిణీ చేసి వారి వీరాభిమానాన్ని చాటుకున్న జి.జయన్న,డి.చిన్న లింగమయ్య, భూమా అఖిలప్రియ దంపతుల పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలుపుతూ ఆ దంపతులను దేవుని ఆశీస్సులతో చల్లగా జీవించాలని పేదలకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు.

# 22 వ వార్డు రైతునగరం వార్డు పర్యటన నిర్వహించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు హరిబాబు ఆధ్వర్యంలో రైతునగరం శిల్పా నగర్ లో వార్డు పర్యటన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని వార్డు మొత్తం పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల నంద్యాల సర్వ నాశనం అయిందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా అభివృద్ధి పనులు లేకపోవడంతో నంద్యాల అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడ చూసిన రోడ్ల సమస్య కాలువల సమస్య నీటి సమస్య కరెంటు సమస్యల లాంటివి ఎక్కువగా ఉన్నాయన్నారు. మమ్మల్ని నమ్మి టిడిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి అధికారాన్ని అప్పజెప్పిన ప్రజలకు కచ్చితంగా వారి సమస్యల పరిష్కరిస్తామని త్వరలోనే రోడ్లు , డ్రైనేజీలు , నీటి సమస్య కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కోమల మధుమోహన్ రెడ్డి భూమా ప్రభాకర్ రెడ్డి సుబ్బారెడ్డి బొర్రా పెద్ద సుబ్బారావు అన్న సంవత్సరం పెద్ద సుబ్బయ్య, పెద్దన్న భువరామకృష్ణారెడ్డి, బుడ్డన్న లింగారెడ్డి, బొర్రా శ్రీనివాసులు, బొర్రా సుబ్బారావు, వేణుగోపాల్, కొల్లూరు శ్రీనివాసులు, పృధ్విరాజ్ యాదవ్ , శ్రీరాములు, శివయ్య మరియు మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమి పాఠశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు.






ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29:
నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల పాఠశాల లో ఆగస్టు 29 అనగా గురువారము పాఠశాలలో ఘనంగా మాతృభాష దినోత్సవపు వేడుకలను జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ అమ్మతో అనుబంధం తెలుగు భాషతో అనుబంధం జీవితాంతం ఉంటాయి. దేశభాషలందు తెలుగు లెస్స అని కీర్తించబడిన తెలుగును మాతృభాషగా పొందిన మనము చాలా గర్వించదగిన విషయము వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడైన గిడుగు వెంకట రామమూర్తి ఆగస్టు 29,1863న శ్రీకాకుళంలోని పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. ప్రపంచీకరణ వలన ప్రస్తుతం కేవలం 27% మంది పిల్లలు మాత్రమే తెలుగు మాద్యములో చదువుతున్నారని తెలుస్తున్నది గ్రాంథిక భాషా స్థానంలో వ్యవహారిక భాషను తీసుకురావడానికి గిడుగు వెంకట రామమూర్తి గారు చేసిన విశేష సేవను మరియు మన తెలుగు భాషను మనం ఎలా రక్షించుకోవాలో కాపాడుకోవాలో మరియు తెలుగు భాష గొప్పతనాన్ని ప్రాముఖ్యతను పిల్లలకు అర్థమయ్యేలా తెలియజేశారు. పాఠశాల చిన్నారులు భారతమాత తెలుగు తల్లి వేశా లతో మరియు కవుల వేశా లతో అందరినీ ఆకట్టుకున్నారు.
ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీ లత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయండి.

**-ప్రభుత్వ, ప్రవేట్ సెక్టార్లలో లైంగిక వేధింపుల నివారణ బోర్డులు ప్రదర్శించండి.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 29:
సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చంటి పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక ఆహార పదార్థాలు అందించడంతోపాటు 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను కూడా గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో 100 రోజుల ప్రణాళిక అమలుపై సిడిపిఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 1663 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలకు పోషక పదార్థాలు అందించడంతోపాటు 100 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. చంటి పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తు, ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 142 సంక్షేమ హాస్టళ్లు ఉన్నప్పటికీ చిల్డ్రన్ హెూమ్స్ ఎందుకు ఏర్పాటవుతున్నాయని కలెక్టర్ ప్రశ్నించారు. తల్లిదండ్రులు ఉంటే పిల్లలు కచ్చితంగా తల్లిదండ్రుల దగ్గరే పెరగాలని.... ఆ బంధం ఆత్మీయత అద్వితీయమైనదని కలెక్టర్ స్పష్టం చేశారు.
జువైనల్ జస్టిస్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ యాక్ట్ ను క్షుణ్ణంగా అధ్యయనం చేసి నిబంధనల ప్రకారం జిల్లాలో ఉన్న 11 చిల్డ్రన్ హెూమ్ సెంటర్లను సిడిపిఓలు తప్పనిసరిగా ప్రతినెల తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. పిల్లలు ఉన్నప్పుడే సెంటర్లను తనిఖీ చేసి టాయిలెట్లు, పారిశుద్ధ్యం, ఆహార పదార్థాలు పంపిణీ, పిల్లల ఆరోగ్యం, నిధుల సేకరణ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన వాస్తవ నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారు. తాను కూడ అన్ని కేంద్రాలను స్వయంగా తనిఖీ చేస్తానని కలెక్టర్ తెలిపారు. అనకాపల్లి తరహాలో జరగరాని సంఘటనలు జరిగితే సంబంధిత సిబ్బందిపై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డోన్, నందికొట్కూరులలో పూర్తి అయిన అంగన్వాడి భవనాలను స్థానిక శాసనసభ్యులతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సిడిపిఓలను ఆదేశించారు. కొరతగా ఉన్న మరుగుదొడ్లను వెంటనే నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో అన్ని గ్రామాల్లో బాల్యవివాహాల నిషేధిత కమిటీలను ఏర్పాటు చేసి బాల్యవివాహాలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కమిటీల్లో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, అంగన్వాడీ కార్యకర్త, పాఠశాల హెడ్మాస్టర్, స్వయం సహాయక సంఘాల మహిళ తదితర సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలో 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సెక్టార్లలో సమాచార హక్కు చట్టం బోర్డు తరహాలోనే లైంగిక వేధింపుల నివారణ బోర్డు కూడా ప్రదర్శించాలన్నారు. మహిళను వేధించినా, దుర్భాషలాడిన, సైగలు చేసైనా, అసభ్యకరమైన సందేశాలు పంపినా సంబంధిత వ్యక్తులపై తీవ్ర కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉంటూ ప్రధానంగా మహిళల్లో రక్తహీనతను అధిగమించడం, మాతృ శిశు మరణాలను గణనీయంగా తగ్గించడం, పోషక ఆహారాల పంపిణీ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాల్లో చురుకుగా విధులు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో న్యూట్రిషన్ గార్డెన్ లను పెంచాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో అన్ని నియోజకవర్గాల సిడిపివోలు, అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నంద్యాలలో భారీ ర్యాలీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29:
నంద్యాలలో వెయ్యి మంది పైగా విద్యార్థులతో జూనియర్ కాలేజ్ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో మేజర్ ధ్యాంచంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి డి.ఎస్ఏ స్టేడియం వరకు జరిగినది. ఈ ర్యాలీని తెలుగుదేశం పార్టీ నాయకులు, యువకిశోరం ఎన్ఎండి ఫిరోజ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కర్నూలు జిల్లా ఒలింపిక్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ జి రవికృష్ణ , డిప్యూటీ డిఇఓ ఆఫీసర్ మహమ్మద్ బేగ్, ఎంఈఓ 2 శివరామకృష్ణ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు మాట్లాడుతూ భవిష్యత్తులో నంద్యాల లో జరగబోయే మరిన్ని క్రీడలకు విజయవంతం కావడానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ డి ఓ రాజు, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ వి శివకుమార్, ఏపి పిఈటిఎస్ ఏపీ ఇ జిల్లా కార్యదర్శి బి రవికుమార్, ఎన్సిసి ఆఫీసర్ ఏం రవికుమార్, వ్యాయామ సంచాలకులు విజయ భరత్ రెడ్డి, పద్మావతి, స్టేడియం శిక్షకులు కిషోర్, సుదర్శన్, లక్ష్మణ్, పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది.




# పశువుల ఆస్పత్రికి రోగం వచ్చింది నయం చేయండి.

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29: ఆళ్లగడ్డ పశువుల ఆసుపత్రికి రోగం వచ్చింది నయం చెయ్యాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో నడిబొడ్డులో వున్న పశువుల ఆసుపత్రి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని ఎప్పుడు పడితే అప్పుడు తాగుబోతులకు కేరాఫ్ అడ్రెస్స్ గా మారిన అక్కడి అధికారులు చూసిచుడనట్లు వ్యవహరించడం వలన అసాంఘిక కార్యక్రమాలకు చోటు చేసుకుందని వారు ఆరోపించారు ప్రభుత్వ వాహనాలు చెడిపోయి మూలన పడేసిన పట్టించుకునే నాదుడే కరువైయ్యారు చుట్టూ ప్రక్కల వున్నా ఇండ్లలోని చెత్త చేదారం వెనుకనుండి కార్యాలయ ఆవరణలో పడవేయడంతో చెత్త చేదారం పెరుకపోయి విష సర్పాలకు విష కీటకాలు పెరిగిపోవడం తో అక్కడి వారే చెత్తను తగలాబేడుతున్నారు ఇలా సమస్యలతో రోగం వచ్చిన పశువుల ఆసుపత్రి కి టీకా వేసి నయం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు.

# వేంపెంట హై స్కూల్ లో ఘనంగా తెలుగు భాష, క్రీడా దినోత్సవం వేడుకలు.

ఆంధ్ర ప్రగతి వెలుగోడు ఆగస్టు 29:




వెలుగోడు మండలం వేంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేంపెంట హై స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ు% కృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగు భాష దినోత్సవం కారకుడైన శ్రీ గిడుగు రామ్మూర్తి మరియు ధ్యాన్చంద్ పటానికి పూలమాలవేసి ఈ కార్యక్రమం ప్రారంభించ డమైనది ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తెలుగు జాతి గొప్పతనం మరియు జాతీయ క్రీడ దినోత్సవం సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలియజేయడమైనది. అనంతరం తెలుగు ఉపాధ్యాయుడు షరీఫ్ ను మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు ని ప్రధానోపాధ్యాయులు మరియు వారి మిత్రబృందం ఘనంగా సన్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో జానపద నృత్యాలు కోలాటాలు చెక్కభజన బజారా సాంగ్స్ చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నాగశేషులు మాదన్న మరియు చెన్నయ్య నీలకంఠేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి రంగారెడ్డి అజ్మబ్రీ పద్మ విద్యార్థులు విద్యార్థునిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోని శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29:




నంద్యాల ప్రభుత్వ ఆసు పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న మూడు నెలల్లో వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శు ప్రసాదు లు మాట్లాడుతూ 20 ఏళ్ల నుండి పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల వేతనాలు మూడు నెలలు నాలుగు నెలలు పెండింగ్ ఉంటే ఏ రకంగా డ్యూటీలు చేసి వాళ్ల కుటుంబాలను పోషించుకుంటారని గత నెల 15వ తారీకు నుండి అనేకసార్లు కాంట్రాక్టర్లు ను అడుగుతున్న వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు తప్ప వేతనాలు వేయడం లేదని ఎక్కువ శాతం శానిటేషన్ లో ఎస్సీలు ఉన్నారు. మూడు నెలల జీతాలు ఇవ్వకుంటే ఏ రకంగా బ్రతుకుతారు వాళ్ల కుటుంబాలు ఏ రకంగా పోషించుకుంటారో అధికారులే చెప్పాలని వారన్నారు ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయకపోతే సోమవారం నుండి విధులు బహిష్కరించి ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, మహేష్,రమణమ్మ,, శ్యామల, సునీత,సరస్వతి,సర్వంజనేయులు, పుల్లయ్య, కిరణ్, సుబ్బమ్మ లతోపాటు హాస్పిటల్లో పనిచేసే శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలలో నిర్ధేశించిన లక్ష్యాన్ని చేధించండి.

**-జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 29:
ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను నిర్ణీత కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పిజిఆర్ఎస్, భూసేకరణ, రీ సర్వే, ఓటర్ల జాబితా సవరణ, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్ లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులు, అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారుల భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తయి పెండింగ్లో ఉన్న క్లైమ్ లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికలను సమర్పించాలని సంబంధిత మండల తహసిల్దార్లను ఆదేశించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని...రీసర్వే ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించి పక్కాగా పకడ్బందీగా చేపట్టాలన్నారు.

# మాతృ శిశు మరణాల రేటు జీరో స్థాయికి తీసుకురావాలి

**-హైరిస్క్ గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 29:
ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించి మాతృ శిశు మరణాలు జరగకుండా వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో జిల్లా స్థాయి మేటర్నిటీ అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డా. పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీజ, డిఐఓ డా. ప్రసన్న, ఐసిడిఎస్ పిడి నిర్మల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ప్రతి గర్భిణీ స్త్రీపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరాయంగా వైద్య సేవలు అందించడంతోపాటు పోషక పదార్థాలు పంపిణీ చేసి మాతృశిశు మరణాల రేటును జీరో స్థాయికి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత మూడు నెలల కాలంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశుమరణాలు జరగడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు పునరావృత్తమైతే సంబంధిత అధికారులను ఉపేక్షించకుండా సర్వీస్




నుండి తొలగించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లి బిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.
ప్రతి గర్భిణీ స్త్రీ నమోదైనప్పటినుండి నిరంతరాయంగా ఫాలో అప్ చేస్తూ వైద్య చికిత్సలు అందిస్తూ కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. ఏ హాస్పిటల్లో మరణం జరిగిన సంబంధిత హాస్పిటల్ సిబ్బంది సమావేశానికి కచ్చితంగా హాజరు కావాలన్నారు. రిఫరల్ హాస్పిటల్ కు పంపేటప్పుడు గర్భిణీ స్త్రీలకు ఎలాంటి చికిత్సలు అందించారు? మరణం ఎలా సంభవించింది? సంబంధిత నివేదికలన్నీ డాక్టర్ల నుండి సేకరించడమే కాకుండా బంధువుల నుండి కూడా ఫీడ్బ్యాక్ తీసుకురావాలని రావాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. సమావేశానికి వచ్చే ముందు అన్ని అంశాలను విశ్లేషించుకోవాలన్నారు. జిల్లాలో స్త్రీశిశు సంక్షేమ శాఖ పనిచేస్తుందా, లేదా అని అన్ని అంశాలలో పనితీరు అస్తవ్యస్తంగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మాతృ శిశు మరణాల నివారణలో వైద్యశాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖలు పూర్తిగా వైఫల్యం చెందాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. నందికొట్కూరు నియోజకవర్గంలో గర్భిణీ స్త్రీలకు సరైన పోషక పదార్థాలు పంపిణీ చేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన సిడిపిఓ, అంగన్వాడీ సూపర్వైజర్, కార్యకర్తలను సస్పెండ్ కు ఫైల్ సర్క్యులేట్ చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడిని ఆదేశించారు. 21 సంవత్సరాలకే నాలుగు డెలివరీలు అవుతున్న శ్రీ శిశు సంక్షేమ శాఖ కౌన్సిలింగ్ ఇవ్వకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైతే సరైన వైద్య చికిత్స కేంద్రానికి రెఫర్ చేయాలని ఆదేశిస్తూ ఫాలో అప్ చేయాలన్నారు. సర్వజన ఆస్పత్రి, డిసిహెచ్ఎస్ లకు ప్రమాద సంకేత లక్షణాలు ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలు వచ్చినప్పుడు వెంటనే తగు అత్యవసర వైద్య చికిత్సలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన 3కె రన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్









ఆంధ్ర ప్రగతిని అంది ఎలా ఆగస్టు 29:
జాతీయ క్రీడా (హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు) దినోత్సవాన్ని మరియు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మానస పుత్రిక ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని పురస్కరించు కొని గురువారం ఉదయం 6:30 గంటలకు 3కె రన్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించడం జరిగింది అలాగే నంద్యాల జిల్లా నుండి అంతర్జాతీయ క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని మరియు క్రీడల్లో అత్యున్నత స్థాయిలో సేవలు అందించినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది.
ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నిమ్మకాయల సుధాకర్ వ్యవహరించగా (క్రీడాభారతి జనరల్ సెక్రటరీ) ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్రీడాభారతి రాయలసీమ జోనల్ అధ్యక్షులు జి రామకృష్ణారెడ్డి, క్రీడా భారతి జిల్లా అధ్యక్షులు శాంతినికేతన్ విద్యా సంస్థలసుధాకర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలమాల సమర్పించి క్రీడాజ్యోతిని వెలిగించి త్రీ కె రన్ ను అతిథులు అందరు కలిసి జండా ఊపి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించినందుకు ఆనందంగా ఉందని క్రీడలకు ఎప్పుడు మేము మా కుటుంబము మరియు మా పార్టీ పూర్తిగా సహకరిస్తుందని ఈ కార్యక్రమానికి పిలిచిన క్రీడాభారతి ఆర్గనైజర్స్ అందరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.మరో ముఖ్యఅతిథి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పరిధి ఆధ్వర్యంలో క్రీడలను కింది స్థాయి నుంచి ఒలంపిక్స్ తీసుకెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తున్నదని దాంట్లో భాగంగా రాష్ట్ర జాతీయ స్థాయిలో పోటీలను క్రీడాభారతి నిర్వహిస్తున్నదని తెలియజేశారు.క్రీడభారతి అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ క్రీడల కోసం నేను మా విద్యాసంస్థలు ఎప్పుడు కూడా ముందుండి ప్రోత్సహిస్తామని క్రీడాభారతి లక్ష్యాన్ని నెరవేరుస్తామని ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం లో పాల్గొన్న పాఠశాల కళాశాలల యాజమాన్యాలకు కోచులకు,పి ఈ టి లకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ కు పాల్గొన్నటువంటి క్రీడాకారులకు అందరికీ క్రీడా భారతి తరపున ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో క్రీడాభారతి నిర్వాహకులు హేమంత్ రెడ్డి,మహేశ్వరి ,రమేష్, రమణ, ఎల్లయ్య, గోపి, సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, బాలకృష్ణ, మాలిక్ భాష, ప్రదీప్ రెడ్డి, పృధ్వీరాజ్ యాదవ్ , నాగార్జున, రాజు, తేజ, అఖిల్, మరియు సుభాష్ అకాడమీ వార మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలి.

**-రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.**

**నైట్ బీట్, పెట్రోలింగ్ పెంచి -నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.**

**-పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.**

**-మట్కా, జూదం చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా ఉండాలి.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 29:
నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం వద్దగల జిల్లా పోలీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ప్రజల మధ్య ఉంటూ నేరాలు జరగకుండా చూస్తూ ఫ్రెండ్లి పోలీసింగ్ పై దృష్టి ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ పై పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం లో వచ్చే ఫిర్యాదులు ప్రాధాన్యతనిస్తూ చట్టపరిధిలో నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు.
పట్టణంలో మరియు గ్రామాలలో స్కూల్లో వద్ద, కళాశాల వద్ద, ముఖ్యమైన కూడళ్ళలో, పట్టణ శివారులలో నేరాలు జరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలి.
హైవే ప్రాంతాలు ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి అందులో భాగంగా బ్లాక్ పాయింట్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి, టర్నింగ్ లలో, ముఖ్యమైన ప్రాంతాలలో సిగ్నల్ బోర్డ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. హైవే మొబైల్స్ సహకారంతో హైవేలలో జరిగే దొంగతనాలపై నిఘా ఉంచి నివారణ చర్యలు తీసుకోవాలి.
పట్టణాలు గ్రామాలలో సమస్యత్మక ప్రాంతాలను గుర్తించి నేరాలు జరగకుండా కమ్యూనల్ గొడవలు జరగకుండా సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, భూతగాదాలు , గంజాయి, అక్రమ మద్యం మొదలగునవి జరగకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.చట్ట ప్రకారం నివారణ చర్యలు తీసుకోని వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.
ఆత్మకూరు సబ్ డివిజన్లోని పరిశ్రమలలో జరిగే ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి నివారణ




చర్యలతో పాటు ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు తీసుకోవలసిన భద్రత చర్యలపై యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి.
త్వరలో జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.
చాలాకాలం పెండింగ్లో ఉన్న పలు కేసులు వివరాలు తెలుసుకొని దర్యాప్తు తొందరగా ముగించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ , ఆత్మకూర్ డిఎస్పి రామంజీ నాయక్, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.